


# ముసలి గోదావరి

ముప్పాళ్ళ శ్రీనివాసరావు

జిలార్ద్రమైన నల్లని మబ్బుల వెనుక గొప్ప కోలాహలం, అలజడి. మబ్బులు గుమికూడి గర్జిస్తున్నాయి. సన్నగా జల్లు పడుతోంది.

ఆ గదిలో గోడ గడియారం రాత్రి పన్నెండు గంటలు చూపిస్తోంది. శివరామయ్యకు నిద్ర పట్టడంలేదు. మంచం మీద వరాగ్గా అటూ ఇటూ కదులుతున్నారు. వర్షపు జల్లు కిటికీలో నుంచి ఆ ఇరుకు గదిలోకి కురుస్తూండటంతో లేచి వెళ్లి కిటికీ తలుపులు మూసేసి వచ్చి పడక్కుర్చీలో జారబడ్డాడు. కొంతసేపటికి మరలా పైకి లేచి ఆ గదిలోనే పచార్లు చేశాడు అతను కొంచెం సేపు.

మరలా తిరిగి వెళ్లి మంచం మీద వాలాడు. అతనికి నిద్ర రావడంలేదు. ఈ మునలితనంలో పగలే కాదు, రాత్రుళ్లు కూడా నిద్ర పట్టకపోవడమంత భయంకరం మరొక టుండదు. బహుశా గడిచిన జీవితం తాలూకు అధ్యాయా లన్నీ జ్ఞప్తికి తెచ్చుకుంటూ నెమరేసుకుంటూ, చేసిన గొప్పలకు మురిసిపోతూ తప్పులకు పశ్చాత్తాపం చెందుతూ జీవిత మనే పుస్తకాన్ని చావు పరీక్ష ముందు పునశ్చరణ చేసుకోవడం కోసమే కాబోలు ఇలా ఈ నిద్ర లేమి రోగం ఈ మునలితనంలో. ఇంట్లో తను తప్పించి అందరూ మంచి నిద్రలోనే ఉన్నారు. కొడుకు, కోడలు వాళ్ల గదిలో; మనవడు తన మంచం మీదే!




నిజంగా అటువంటి సందర్భంలో గాఢంగా నిద్రపోతున్న వాళ్లను చూస్తూంటే నిద్ర పట్టనివాళ్లకు ఎంత అసూయగా ఉంటుందో. గోడ గడియారంలో చిన్న ముల్లు చుట్టూతా తిరుగుతూ చేస్తున్న టిక్కు టిక్కు మన్న శబ్దం ఆ గదిలో మరీ పెద్దగా వినిపిస్తోంది. అలా గడియారం వైపే దృష్టి నిలిపి చూశాడు కొంచెం సేపు శివరామయ్య. అతనికి ఉన్నట్లుండి తన రత్నం గుర్తొచ్చింది. ఇప్పుడే కాదు, అప్పుడప్పుడూ తరచూ ఆ సమయంలో అలా ఆ నిద్ర పట్టని అవస్థలో తన రత్నం గుర్తుకు రావడం మామూలే! అలాంటప్పుడు వెంటనే రత్నాన్ని చూడా లనిపిస్తుంది. కానీ ఎలా చూడగలడు? ఇప్పుడు ఆమెను ఎలా కలవగలడు?

అందుకే చేసేది లేక ట్రంకు పెట్టెలో నుంచి తమ పెళ్లికి తీయించుకున్న ఫోటో చూస్తూంటాడు అలా అనిపించినప్పుడల్లా. ఇప్పుడు ఇక్కడే కనుక రత్నం ఉంటే ఎంత బాగుంటుంది!

తను వద్దన్నా కూడా పాద సేవంటూ ఎంచక్కా కాళ్లు వత్తుతుంది. 'ఒళ్లంతా నొప్పులుగా ఉన్నాయే' అని ఓ మాటంటే చాలు, ఒళ్లంతా మర్దనా చేస్తుంది. 'ఇక చాల్లే' అనేదాకా ఊరుకోదు. 'కాస్తంత తల పోటుగా ఉందే!' అని అనడం తరువాయి, అమృతాంజనం పూసి తలకు గుడ్డకట్టి ఉప్పుతో దిష్టి తీస్తుంది. 'నా కెవరు దిష్టి పెడతారే!' అంటే, 'ఎవరో ఎందుకూ! నేనే! నీలాంటి దేవుడు దొరికినందుకు నన్ను చూసి నేనే ఎంతగానో గర్వపడుతూంటాను, తెలుసా!'' అంటూ ముసిముసిగా నవ్వుకుంటుంది తనలోనే.

అలా అని తనువు చాలించి పరలోకాల్లో కలిసిపోయిన కీర్తిశేషురాలు కాదు అతని భార్య రత్నం. కానీ అతను అలా శాశ్వతంగా దూరమైనవాళ్లను గుర్తు చేసుకునే మాదిరిగానే గుర్తు చేసుకుంటాడు. నిజానికి ఆమె చనిపోయి ఉంటేనే బాగుండేదేమో! బతికుండీ దూరంగా ఎడబాటుగా ఒకరికొకరు కలుసుకోకుండా, చూసుకోకుండా బతకడం కన్నా అలా అతనే, లేక ఆమో, లేక ఇద్దరూనో చనిపోయి ఉంటే ఎంత బాగుండేదో కదా! అని అనుకుంటాడు శివరామయ్య అప్పుడప్పుడూ - కలచివేసే బాధను అణచుకోడానికి.

తనూ, తన భార్య మమేకమై తను సమర్పించిన అంకురాన్ని పవిత్రంగా పవిత్ర ధర్మంగా తన భార్య నవ మాసాలూ మోసి పురిటి నొప్పులు భరించి, మరో జన్మ ఎత్తి జన్మనివ్వగా పాతికేళ్లు పెరిగి పెద్దై పెళ్లిళ్లు చేసుకున్న ఇద్దరు కొడుకులూ కలిసి ఆలోచించి, 'కలసి ఉంది చాలు! ఇక మీరు విడిపొండి!' అంటూ విడదీసి పాలిస్తున్నారు ఆ దంపతుల్ని

వాళ్లూ కొడుకులంటే! శివరామయ్య రెక్కల కష్టాన్ని ఇద్దరూ వాటా వేసుకుని వాటితోపాటే తండ్రిని పెద్దకొడుకు, తల్లిని చిన్నకొడుకు పంచుకుంటూంటే, "మమ్మల్ని విడదీసే హక్కు మీ కెవరిచ్చార్రా? మేమే కనుక కలిసి ఉండకపోతే అసలు మీరు ఎక్కడ్నుంచి పుట్టేవారు?' అని శివరామయ్య ప్రశ్నించలేదు. పాపం, అతను నోరు తెరవలేదు. నోరు తెరచి అడగబోయిన భార్య సీతారత్నం వైపు ఎలా చూశాడో తెలియదు, ఆమె కూడా ఆ ప్రయత్నం మానుకుంది.

తర్వాత పెద్దమనుషు లంతా వెళ్లిపోయాక భర్తను నిలదీసింది - "నా కడుపున పుట్టిన ఆ వెధవలు మనిద్దర్నీ అలా పంచుకుంటుంటే ఏమీ మాట్లాడకుండా నోరు మూసు క్కూర్చున్నా రెందుకు?'' ఆవేశంగా అంది - భర్త వియోగాన్ని తట్టుకోవడం తన వల్ల కాదన్నట్టు.

"పెద్ద మనుషుల ముందు అలా ఏం మాట్లాడతాం? ఇంకా ఎక్కువ మాట్లాడితే మీ ఇద్దరినీ ఎవరూ చూడం! మీ దారి మీరు వెతుక్కోండి అంటారు!''

"అలాంటప్పుడు మన వాటా మనకు పడేయమనాల్సింది. మీ కష్టాన్ని వాళ్లే ఎందుకు అనుభవించాలి?''

"పిచ్చిదానా! వాళ్లు చల్లగా ఉంటే అంతే చాలు! అయినా, మనం మాత్రం ఇం కెన్నాళ్లు బతుకుతామనీ! అదీ గాక, ఈ ముసలితనంలో ఇంతకన్నా కావలసిం దేముందని పెద్దమనుషులు పత్తాను పలికారు, చూశావా! అంతేనే మరి! ఈ వృద్ధాప్యంలో మ నిద్దరం విడిపోయి కొడుకుల దగ్గర కాలం వెళ్లబుచ్చినా పరవాలేదు కానీ, ఇద్దరం కలిసి కొడుకుల దగ్గరనుంచి విడిపోయి బతికితే సమాజం మెచ్చుదు. చూశావా, విచిత్రం!''

"సమాజం కోసమని మనల్ని మనం దూరం చేసుకుంటామా! అయినా మనల్ని దూరం చేసే హక్కు వీళ్ల కెవరిచ్చారు?''

"ఏం దూరమే, పిచ్చిదానా! ఆ వీధిలో నువ్వు ఈ వీధిలో నేనూ! రోజూ కలుసుకోవచ్చు. పొద్దున్న నుంచీ పొద్దెక్కేదాకా పిచ్చాపాటీ మాట్లాడుకోవచ్చు. కాకపోతే తిండి, పడుకునే ప్రదేశమే వేరు వేరు. అంతేగా!'' భార్యను సముదాయించాడు.


నిజానికి అతను ఊహించినట్లుగా అలా జరగలేదు. అసలు కొడుకులకు కానీ, కోడళ్లకు కానీ వీళ్లిద్దరూ కలుసుకోవడం గిట్టదు. వీళ్లు కలుసుకుంటే వాళ్ల మీద ఏవేవో చెప్పుకుంటారనీ, వాళ్లను సూరిపోసుకుంటారనీ అనుమానం. అందుకే వాళ్లు కలుసుకోకుండా నిబంధన పెట్టారు. అదీ కాకుండా కలుసుకుని, తాపీగా మాట్లాడుకునే అవకాశం లేకుండా చేశారు.

చిన్నకొడుకు శివరావు వాటాకు వెళ్లిన రత్నం పొద్దున్న లేచింది మొదలు ఇంటి పనీ, వంట పనీ - అన్నీ తనే చూసుకోవాలి. చిన్న కొడుకు, కోడలూ ఇద్దరూ ఉద్యోగస్తులే. వేకువజామునే లేచి, వాళ్లు ఆఫీసుకు బయలుదేరేలోపే భోజనం తయారుచేసి టిఫిన్ బాక్స్ సిద్ధం చేయాలి. మనవళ్లని నిద్ర లేపి వాళ్లకు స్నానాలు చేయించి, బట్టలు తొడిగి తయారుచేసి బడి దగ్గర వదిలి రావాలి. మళ్లీ మధ్యాహ్నం బడికి వెళ్లి వాళ్లకు అన్నం తినిపించి రావాలి. సాయంత్రం కాగానే వెళ్లి వాళ్లను తిరిగి తీసుకురావాలి. ఈలోపు 'టీ' తయారుచేసి వచ్చిన కొడుకు, కోడలికి అందివ్వాలి. వాళ్ల స్నానాలకు నీళ్లు సిద్ధం చేయాలి. వాళ్లు ఖాళీ చేసి తీసుకొచ్చిన టిఫిన్ బాక్స్ శుభ్రంగా కడగాలి. అదీ కాకుండా తను

## బాలీవుడ్ బాణీ

### పుస్తకాల పురుగు

కరిష్మాకు జీవితంలో రెండే రెండు కోరికలు ఉండేవి. ఒకటి విడిపోయిన తన తల్లిదండ్రులను ఒకటిగా చేయడం. అది ఈ మధ్యనే నెరవేరింది. ఇక రెండోది ఆగిపోయిన తన చదువును పూర్తిచేయడం. చదువు విషయంలో ఆమె స్ఫూర్తిగా తీసుకున్న దెవరినో తెలుసా? ఇంకెవరు, గోవింద! 'నిరక్షరకుక్షి'గా పేరు పడిన గోవిందకు 'చదువు, దాని వలన ప్రయోజనాలు' అనే అంశంపై రోజూ లెక్చర్ కొడుతున్నదట. ఈ ఇద్దరూ ఒకే ఎగ్జామినేషన్ హాల్లో కనిపించినా ఆశ్చర్యపడే పనిలేదు మనకు!



ఇక్కడికి వచ్చిన వెంటనే పనిమనిషిని మానిపించేసింది చిన్నకోడలు. దాంతో వాళ్ల పని కూడా తనే చేయాల్సి వస్తోంది.

ఇంత చేస్తే చివరికి ఏదో ఒక విషయాన్ని ఎరగా పెట్టుకుని విమర్శించకుండా ఉండదు తన కోడలు. ఒక్క మాటలో చెప్పాలంటే తనను ఓ పనిమనిషిని చూసినట్లే చూస్తుంది. నోరారా 'అత్తయ్యా!' అని కూడా పిలవదు. 'ఏయ్! నిన్నే! ఇదిగో, నువ్వే!' అంటుందే తప్ప, నోరారా 'అత్తయ్యా!' అని పిలిచిన పాపాన పోలేదు. ఏ రోజైనా 'నువ్వు కూడా తిన్నావా?' అని అడిగిన జ్ఞాపకం లేదు. కోడలు పరాయిది కదా అనుకుంటే జన్మనిచ్చిన కొడుకు కూడా 'అమ్మా! నువ్వు కూడా తిను మాతోపాటే!' అని అడిగితే ఒట్టు! వాళ్లంతా తినేసి, ఏమైనా మిగిలితే అది తను తినాలి. లేకపోతే పస్తు పడుకోవాల్సిందే! అలాంటి సందర్భాలు ఎన్ని లేవు?!

ఓ విధంగా ఆలోచిస్తే తను ఇక్కడుండటం వలన తన కేం లేదు కానీ, వీళ్లకే ఎక్కువ లాభం. ఓ పనిమనిషి, వంట మనిషి, చాకలి ... ఇంతమంది పనీ తనొక్కతే చేస్తుంది - ఒక్క పైసా కూడా తీసుకోకుండా వాడికి జన్మనిచ్చిన పాపానికి!

అందుకే అప్పుడప్పుడు తన భర్త మీద ఆమెకు కోపం వస్తుంది. ఇలా ఇద్దరినీ విడదీస్తుంటే చూసి నోరు మెదపకుండా ఉన్నందుకు.

అదేమంటే, "పిల్లలు మనవాళ్లే కానీ, పరాయి వాళ్లు కాదు కదా! వాళ్లు సుఖపడితే అంతే చాలు. మన పెటూ చివరిరోజులాయె. ఎలా గడిస్తే మాత్రం ఏమిటే పిచ్చిదానా!" అంటూ దాటేస్తాడే తప్పించి అసలు విషయంలోకి రాడు. ఇంకా ఎక్కువ మాట్లాడితే 'సమాజం కోసం' అంటాడు. అంతే! తినటానికి తిండి లేకపోయినా పరవాలేదు కానీ, పరువు మర్యాదలకు మాత్రం ఏ మాత్రం ఆటంకమొచ్చినా తట్టుకోలేడు ఈ మధ్యతరగతి మానవుడు.

నిజానికి ఆమెకు అలా హుందాగా సమాధానం చెప్తాడనే కానీ, అతనికి మాత్రం లోలోపల హృదయాంతరాళాల్లో వేదన లేదనా?!

పాపం! అతను మాత్రం ఏం సుఖపడుతున్నాడూ? పెద్దకొడుకు సాంబరాజు దగ్గర పొద్దున్నే మబ్బుల్లో లేచి వెళ్లి పాల బూతుకెళ్లాలి. అక్కడ చాంతాడంతటి 'క్యూ'లో నిలబడి పడిగాపులు కాచి పాల పేకెట్ తీసుకురావాలి. మనవడిని నిద్ర లేపి కూర్చోబెట్టి చదివించాలి. వాడికన్నా బరువైన వాడి పుస్తకాల సంచీని తగిలించుకుని వాడినీ ఎత్తుకుని తీసుకెళ్లి వాడి స్కూలు దగ్గర దించిరావాలి. వస్తూ వస్తూ రిక్షా పిలుచుకుని వస్తే దాంట్లో ఎక్కి కొడుకు ఆఫీసుకెళ్తాడు దర్జాగా! మధ్యాహ్నం కాగానే కేరేజీలు తీసుకుని రిక్షా ఎక్కకుండానే కొడుకు ఆఫీసుకు, మనవడి స్కూలుకు వెళ్లి ఇచ్చిరావాలి.

ఇలా చేస్తే ఓసారి పెద్దకొడుకు ఏమన్నాడంటే, "సు వేం చేశావ్ నా కోసం? పార్ట్ టైము ఉద్యోగాలు చేసుకుని నేను చదువుకున్నాను. ఇంతటివాణ్నయ్యాను!" అని.

అలా వా డన్నమాట అతనికి హృదయం మీద గాయం చేసింది. వా డలా అన్నప్పుడు ఏమీ మాట్లాడలేకపోయాడు అతను. కారణం చిన్నప్పటినుంచీ వాడికైన ఖర్చు ఎక్కడా రాసి ఉంచలేదు. టౌన్లో ఉంచి వాడిని చదివిస్తూ నెలనెలా డబ్బు పంపిస్తూ చేసిన మనిఆర్డర్ రసీదులు భద్రపరచలేదు. స రెక్కడా అకౌంట్ రాయలేదు. అలా డబ్బు పంపించడం తన బాధ్యతగానే భావించాడే తప్పించి భవిష్యత్తులో కొడు కిలా అంటాడని ఊహించలేకపోయాడు అతను. ఎంతైనా తండ్రి కదా! నాన్న కదా! అయ్య ... బాపు కదా!!

అలా కాకుండా కొడుకై ఉంటే ఆడిటర్ దగ్గర మరీ తయారుచేయిస్తాడు అకౌంట్స్ - తండ్రికే గనుక డబ్బు ఖర్చు చేస్తే!

ఓసారి ఇలానే పరీక్షకు ఫీజు ఎక్కువ మొత్తం అర్జెంట్‌గా కట్టాలని వాడు అడిగితే తన భార్య బంగారు పుస్తెలు - ఆమె పుట్టింటివాళ్లు పెట్టినవి తాకట్టు పెట్టి డబ్బు తెచ్చిచ్చాడు. పుట్టింటివాళ్లు పెట్టినవి ఇవ్వడానికి ఒప్పుకోని ఆమె తనకు పుట్టిన కొడుక్కి అనగానే మారుమాట్లాడకుండా ఇచ్చేసింది. అది మొదలు ఇప్పటికీ పరిస్థితులు అనుకూలించకపోవడంతో తాకట్టు పెట్టిన తాడు వదిలించలేకపోయాడు శివరామయ్య.

తనను ఎంతగానో ఆదుకుని, తన నింతవాడిని చేసిన ఆ బంగారు తాడును తాకట్టు నుంచి వదిలించే ప్రయత్నం ఏమీ చేయలేదు డబ్బు పుష్కలంగా ఉన్న పెద్దకొడుకు సాంబరాజు. దాంతో ఆమె మెడలో మామూలు సూలు పసుపుతాడే మిగిలింది ఇప్పటికీ!

---

## 'విజేత' విచిత్రం

సంజయ్‌దత్ హీరోగా నటించిన 'విజేత' చిత్రం ఆయన జైల్లో ఉండగానే విడుదలైంది. అదెలా సాధ్యమైందంటే, నాలుగు పాటలు మినహా చిత్రం మిగతా భాగమంతా పూర్తయింది. అయితే సాంకియా అనే నిర్మాత, సంజయ్, రవీనాలతోనే 'భుడియా' అనే చిత్రాన్ని మొదలుపెట్టి నాలుగు పాటలు మాత్రమే తీశాడు. ఈ విషయం తెలుసుకున్న 'విజేత' దర్శకుడు ఆ పాటలు కొనుక్కుని తన చిత్రంలో పెట్టేశాడు. వినడానికి విచిత్రంగా ఉన్నా, ఇది నిజంగా జరిగిన ఏర్పాటు!

మసూద్ అన్సారి



పెద్దకొడుకు పెళ్లయిన మొదట్లో అప్పులు కొంతమంది అంటూండేవాళ్లు శివరామయ్యతో - "నీ కోడలు మెడలో బంగారు తాడుండి, నీ భార్య మెడలో సూలు తాడుంటే అత్తయ్యగా ఆమెకు అవమానం కాదా!" అని. కానీ విడిపించడానికి అప్పట్లో అతని దగ్గర డబ్బు లేదు. వచ్చిన కట్నంలో ఏమైనా సర్దుతాడేమో నని అడిగి చూద్దామనుకున్నాడు. కానీ వాడంతట వాడు వాడి కోసం తాకట్టు పెట్టిన తాడు విడిపించాలి కానీ, మనను చంపుకుని త నెలా అడగ్గలడు? అందుకే ఊరుకున్నాడు శివరామయ్య అడక్కుండానే!

బయట వర్షం తగ్గినట్లుంది. దాని స్థానంలో ఈదురుగాలులు. బాగా చలిగా ఉంది. గడియారం వైపు చూశాడు. ఆశ్చర్యం! అంటే రాత్రంతా మెలకువతోనే ఉన్నాడన్నమాట! అతను పాలబూత్‌కెళ్లే సమయం ఆసన్నమయింది. అయినా ఈ చలిలో వెళ్లగలనా అనుకున్నాడు. కానీ వెళ్లాలి. తప్పదు కదా! పైకి లేచి దుప్పటి చుట్టుకుని బయలుదేరాడు. అలా బయట కొచ్చిన ఆ సమయంలో పొగాకు చుట్ట వెలిగిస్తాడు. ఎందుకంటే ఇంట్లో అతను చుట్ట తాగే స్వాతంత్ర్యం లేదు మరి!

పాలబూత్ కెళ్లేసరికి సంభ్రమాశ్చర్యం! అక్కడ అతని కోసం ఎదురు చూస్తున్నట్లు అతని భార్య రత్నం! ఆమెను చూడగానే అతని మొహం వికసించింది. చుట్టుకున్న దుప్పటి ఒక్కసారిగా తీసేసి ఉత్సాహంగా చూశాడు ఆమెను. ఒకరి నొకరు తనివితీరా చూసుకున్నారు.

అతన్ని ఆపాదమస్తకం పరిశీలనగా చూస్తూ, ఆందోళనగా అంది - "ఏమిటీ బాగా చిక్కిపోయావు?"

ఆ మాటలకు అతను పేలవంగా నవ్వాడు.

"అ దేం లేదు. చాలా రోజుల తర్వాత చూస్తున్నావు కదా, అందుకే అలా అనిపిస్తున్నాను. నాకేం నా పెద్ద కోడలు నన్ను పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటోంది. అ మాట కొస్తే నువ్వే బాగా చిక్కిపోయావు!" అసలు విషయం చెబితే ఎక్కడ భార్య బాధపడుతుందో నని చెప్పలేదు అతను.

"అ దేమీ లేదు, చిన్నకోడలు నన్ను చాలా బాగా చూసుకుంటుంది. తన సొంత తల్లిలా చూసుకుంటుంది. నాకు నీ గురించే దిగులు!" తనూ అంతే - అలా భర్త సంతృప్తి కోసం నిజాన్ని దాచింది.

"నా గురించి దేనికే దిగులూ? అన్నట్లు, ఎన్నడూ లేనిది ఇలా వచ్చావేమిటీ! నన్ను చూడాలనిపించిందా! నేనూ రాత్రంతా నీ గురించే ఆలోచిస్తూ ఉండిపోయాను."

"అది సు వ్వేమీ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. నీ ముఖం మీద కన్నీటి చారలు చూస్తుంటే అర్థమవుతుంది!"

"ఆఁ, అసలు సంగ తేమిటంటే, చిన్న కోడలికి హైదరాబాదుకు . బదిలీ అయింది. ఆమె అక్కడకు వెళ్లిపోయింది కూడా. తిరిగి ఆమెను ఇక్కడకు బదిలీ చేయించడానికి ఎంతో ప్రయత్నం చేశాడు చిన్నోడు. కానీ సాధ్యపడలేదు. దాంతో వాడు డబ్బుపెట్టి పలుకుబడి ఉపయోగించి ప్రయత్నం చేసుకుని వాడి క్కూడా అక్కడికే బదిలీ . చేయించుకున్నాడు!" ఆమె

నేలవైపు చూస్తూ చెప్పుకుపోతోంది.

"చిన్న కోడలికిబదిలీ అయిందన్న విషయమే తెలియదు నాకు! ఆశ్చర్యంగా అన్నాడు. 'అయినా అంత వివరంగా చెప్పేవాళ్లు ఎవరున్నారు నాకు, ఇది తప్పించి!' అని తనకు తానే నంజాయిషీ ఇచ్చుకున్నాడు మనసులో.

"ఈ రెండు రోజుల్లో సామాను మొత్తం వంపించేస్తున్నారు. నన్ను కూడా అక్కడికి వచ్చేయమని బతిమాలుతున్నారు. వచ్చేవారమే మా ప్రయాణం!" దిగులుగా చెప్పింది ఆమె.

"నిజమా నువ్వు చెప్పేది! అయితే ఇక నువ్వు దూరంగా వెళ్లిపోతున్నావన్నమాట!"

"ఇప్పుడు మాత్రం దూరంగా లేమా?"

"అది కాదే! దూరమంటే ఓ వీధి. అంతే కదా! దగ్గరలో ఉన్నావన్న ఆలోచన. అదే చాలు, ఓ వేళ చావు ఘడియ దగ్గరవడినప్పుడు కబురు చేస్తే వెంటనే ఆఖరి చూపు దక్కించుకోటానికి రావడానికి దగ్గరలోనే ఉంటావు కదా ఇక్కడైతే!"

ఎందుకో ఆ మాటలంటూంటే అతని హృదయాన్ని గునపంతో పొడుస్తున్నప్పుడు పొందే నొప్పిలాంటి ఆవేదన మరింతగా బాధించింది.

"అదేం మాటయ్యా! పొద్దున్నే అలాంటి మాటంటావు!" అంటూ నొచ్చుకుంది ఆమె.

"ఏమోనే, ఇక మళ్లీ మనం ఎప్పుడు కలుసుకుంటామో, ఏమో! నువ్వేమో బాగా దూరం వెళ్లిపోతున్నారు!" చాలా బాధగా అన్నాడు అతను.

"అన్నట్టు, ఆ రోజు రైల్వే స్టేషనుకు రారాదయ్యా!" బతిమాలుతున్నట్టుగా అంది.

"వస్తాన్లేవే తప్పకుండా! అంత పెద్దనగరానికి నువ్వెళ్తుంటే నిన్ను సాగనంపటానికి రాకుండా ఎలా ఉంటానూ?"

శివరామయ్యలో గొప్ప కోలాహలం, అలజడి. అతని హృదయంలో మబ్బులు గుమికూడి గర్జిస్తున్నాయి. వియోగ దుఃఖం అనుభవిస్తేనే కానీ అర్థమవదు అలతి పదజాలంతో. ఇప్పుడు కానీ అతనికి తెలిసిరావడంలేదు - తననీ, తన భార్యనూ కొడుకులు విడదీయట మంటే ఏమిటో!

చిన్న కొడుకు శివ రానే వచ్చాడు - తనకు చెప్పాలనో, లేక అన్నయ్యకు చెప్పాలనో - ఎలాగైతే నేం వెళ్తున్నా నని చెప్పడానికి వచ్చాడు. "వెళ్తున్నాను, నాన్నా!" అని అన్నాడే కానీ, 'అమ్మను కూడా నాతోపాటే తీసుకెళ్లాను, తీసుకెళ్లమంటావా?' అని మాత్రం అడగలేదు.

అలా తన అనుమతి అడుగుతాడని ఊహించిన శివరామయ్యకు నిరాశే మిగిలింది. తనూ స్టేషనుదాకా బయలుదేరాడు. రైల్వే స్టేషనంతా జనంతో సందడిగా ఉంది.

"ఏమే రత్నం! మళ్లీ మనం కలుసుకుంటామంటావా!" సందిగ్ధావస్థలో నుంచి అడిగాడు.

ఆమె మాత్రం మౌనంగానే ఉంది.

"ఏమో! బహుశ ఇదే మన ఆఖరి కలయిక అవుతుందేమో! మళ్లీ మనం ఒకరినొకరు చూసుకోలేమేమో!" అతనే అన్నాడు.

"అన లిదంతా నువ్వే చేశావు. ఇదంతా నీ మూలానే!" చివరి మాటను కాస్త రోషంగానే పలికింది. మళ్లీ ఆమే అంది - "ఇప్పుడైతే ఏమైంది? మన వాటా మనకు పడేయమని అడగరాదా! మన గంజి మనం కాచుకుందాం. చివరి మజిలీ కూడా కలిసే దాటుదాం. నీ ఒళ్లో తల పెట్టుకుని చివరి శ్వాస విడిచి, పుణ్యస్త్రీగా నీ సమక్షంలోనే చనిపోవాలని నా కోరిక!" ఆమె కళ్లల్లో నీళ్లు ఉబికాయి ఒక్కసారిగా.

అతను ఆమెను అక్కున చేర్చుకుని తల మీద చేత్తో నిమురుతూ సముదాయించాడు.

'అవును! ఇప్పుడు మాత్రం మునిగిపోయిందేముంది! ఇద్దరూ కలిసి ఇక్కడే విడిగా ఉండొచ్చు కదా!' శివరామయ్య మౌనంగా ఆలోచిస్తున్నాడు.

"ఏమయ్యా! ఏమీ మాట్లాడ వేమిటీ? చెప్పు!" మరింతగా నొక్కి పలుకుతూ అడిగింది.

అతను నిర్వేదంగా, పేలవంగా నవ్వాడు. గాఢమైన నిట్టూర్పు విడిచాడు.

"అలా చేస్తే ఈ సమాజం హర్షించదే! కొడుకులతో బంధం తెంచేసుకున్నాడు శివరామయ్య అన్న అపవాదు ఈ శివరామయ్య భరించలేడే! అదీగాక అలా ఉంటే మన పిల్లలకు కూడా ఎంతో చెడ్డపేరు రాదా! అయిందేదో అయింది. ఇలాగే గడిచిపోనీ!" తన నిర్ణయాన్ని మాత్రం మార్చుకోలేదు శివరామయ్య.

స్టేషన్‌లో గంట మోగింది. చిన్నగా రైలు వస్తున్న శబ్దం వినిపిస్తోంది. "అయితే నన్ను విడిచి నన్ను వాళ్లతో అక్కడకు వెళ్లిపొమ్మంటావా?" బాధగా అడిగింది.

ఇంతలో చిన్న కొడుకు వచ్చి, "అమ్మా! త్వరగా వెయ్యి, రైలు వచ్చేస్తోంది!" అంటూ హడావుడి చేసి అక్కడినుంచి కదిలాడు.

రత్నం వంగి భర్త కాళ్లకు నమస్కారం చేస్తూంటే, తల మీద తన చేత్తో "దీర్ఘ సుమంగళీభవ!" అని దీవిస్తూ మెడలో వేళ్లాడుతున్న పసుపుతాడు వైపు చూశాడు. అది మామూలు తాడే - నూలుది! బంగారంది ఎలా అవుతుంది? ఆ కట్టు నుంచి ఎవరు విడిపించారని బంగారాని దవుతుంది!

అతని మనసు వివర్ణమైపోయింది. భారమైపోయింది. ఎండిపోయిన ఏరులా అయిపోయింది.

"చూడు, తన భార్యకు బదిలీ కాగానే ఆమె ఎడబాటు తట్టుకోలేక డబ్బు ఖర్చు చేసి తనూ బదిలీ చేయించుకుని ఎంత హుషారుగా భార్య దగ్గరకు వెళ్లిపోతున్నాడో నీ కొడుకు! కానీ నువ్వా ఉన్నావు ..." అని నొచ్చుకుంటూ, కళ్లొత్తుకుంటూ నంచీ తీసుకుని అక్కడినుంచి కదిలింది ఆమె.

ఊహించని ఆమె మాటలకు స్థాణువైపోయి, ఆమె వెళ్తున్న దిశవైపు అలాగే చూస్తూండిపోయాడు.

సిగ్నల్ ఇచ్చారు. రైలు కదిలింది. రత్నం కిటికీలో నుంచి చేయి ఊపుతూనే ఉంది. అతను అలానే అటువైపు చూస్తూండిపోయాడు.

అలా ఆమె రైలులో వెళ్లిపోతుంటే ఆమెనుకాలం తన దగ్గరనుంచి దూరంగా తీసుకెళ్లిపోతున్న వేదనాభరితమైన అనుభూతి! అతనిలో ఒక్కసారిగా దుఃఖం ఉప్పొంగింది. అతని కళ్లలో కన్నీళ్లు జీవధార కట్టాయి.

'వాడు ఆలి తప్పించి అమ్మా నాన్నల అవసరం తెలిసీ ప్రవహించే గోదావరి. కోరికలతో ఉరకలేసే పడుచు గోదావరి. కానీ నేను ప్రవహించి ప్రవహించి అలసిపోయి పిల్లల మీద మమకారం, సమాజ మంటే భయం, పరువు మర్యాదల మీద మక్కువలతో ఉరకలెయ్యలేని ఎండిపోయిన ఏరునే నేను! ప్రవాహం ఆగిపోయిన ముసలి గోదావరినే నేను! అవును, నేను ముసలి గోదావరిని!' - కళ్లు తుడుచుకుని వెనుతిరిగాడు శివరామయ్య.

[కథ చెప్పి కథను కంచికి పంపి తను కనుమరుగైన నాన్నగారు కీ.శే. ముప్పా శివనాగేశ్వరరావు గారికి ఈ చిరు కానుక - రచయిత]

●

బాలీవుడ్ బాణీ



## నానా కోరిక

విలక్షణ నటుడు నానా పాటేకర్‌కు ఒక కోరిక ఉంది. అది త్వరలోనే ఒక రూపు కూడా దిద్దుకోనున్నది. మహారాష్ట్ర పశ్చిమ ప్రాంతం నుంచి వచ్చే పేద ప్రజలకు ఉచిత వైద్యం కోసం కేన్సర్ ఆసుపత్రి నెలకొల్పాలనేదే నానాకు ఉన్న కోరిక. ఈ ఆలోచన అతను ఇటీవల టాటా మెమోరియల్ ఆసుపత్రి సందర్శించినప్పుడు వచ్చింది. ఆసుపత్రికి వచ్చినవారు ఉండేందుకు వసతి లేక, మధ్యలోనే వెళ్లిపోవడం నానాను కలచివేసింది. రోగులకు చికిత్సతోపాటు సందర్శకుల వసతినీ దృష్టిలో పెట్టుకుని ఈ ఆసుపత్రిని నిర్మించనున్నట్లు నానా చెప్పాడు. పది కోట్ల రూపాయలు సేకరించి, వివిధ వర్గాలతో ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఆసుపత్రి నిర్వహణ బాధ్యతను వారికి అప్పచెబుతానని అతను ప్రకటించాడు. నానాలాంటి నటీనటులు ఎంతమంది ఉంటారు చెప్పండి!

మసూద్ అన్సారి